# నమస్తే తెలంగాణ
DISTRICT SUPPLEMENT

# వికారాబాద్

శనివారం 18 నవంబర్ 2023
SATURDAY, NOVEMBER 18, 2023
VIKARABAD
పేజీలు : 12
PAGES


## కాంగ్రెస్ జిమ్మిక్కులను నమ్మొద్దు

కార్మికుల సంక్షేమానికి సీఎం కేసీఆర్ పెద్దపీట

కాంగ్రెస్‌లో ప్రతి ఒక్కరూ సీఎం అభ్యర్థులే

ఓట్ల కోసమే 'గ్యారెంటీ' ఎర.. ప్రజలు మోసపోయి గోస పడొద్దు

ఆటో డ్రైవర్ల ఆత్మీయ సమ్మేళనంలో గనులు, భూగర్భ వనరుల శాఖల మంత్రి మహేందర్‌రెడ్డి

9



కొడంగల్ పట్టణంలో జరిగిన ఆటోడ్రైవర్ల ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న మంత్రి మహేందర్‌రెడ్డి





పెద్దేముల్ : గొట్లపల్లిలో ప్రజా ఆశీర్వాదయాత్రలో ప్రజలతో కలిసి నడుస్తున్న తాండూరు ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి



3 గంటల కరెంటు కాంగ్రెస్ విధానమంటేనే ఉలిక్కిపడుతున్న రైతాంగం

పెద్ద మోటర్లతో జిల్లా రైతులపై పెను భారం

కాలిపోయే మోటర్లు, ట్రాన్స్‌ఫార్మర్లతో రైతులకు కష్టాలు తప్పవు

రాత్రిళ్లు మళ్లీ లాంతర్లతో పొలాలకు వెళ్లాల్సి వస్తుందంటున్న అన్నదాతలు

### అవగాహన లేని మాటలతో రైతులను మోసం చేయడమే..



నాకు రెండు ఎకరాల సొంత భూమి ఉన్నది. ఏడెకరాల భూమి కౌలుకు చేస్తున్నాను. నా సొంత భూమి, కౌలు భూమికి సైతం 5 హెచ్‌పీ బోరు మోటర్లను వాడుకుంటూ తెలంగాణ ప్రభుత్వం ఇస్తున్న 24 గంటల కరెంటుతో రెండు పంటలు పండిస్తున్నాను. రాష్ట్ర టీపీసీసీ ప్రెసిడెంట్ రేవంత్‌రెడ్డి వ్యవసాయంపై ఏమాత్రం అవగాహన లేకుండా మాట్లాడుతున్నాడు. మూడు గంటల కరెంటు సరిపోతది, పది హెచ్‌పీ మోటర్లు పెట్టుకోవాలని వ్యాఖ్యానించడం తెలంగాణ రైతాంగాన్ని మోసం చేయడమే. మండలం మొత్తం వెతికినా ఒక్క 10 హెచ్‌పీ మోటర్ కూడా దొరకదు. వ్యవసాయంపై అవగాహన లేని నాయకుడికి రైతులందరం ఓటుతో బుద్ధి చెబుతాం.

-మడుగు పాండు, మోత్కూర్ గ్రామం, దోమ మండలం

# రేవంత్ అజ్ఞానంపై రైతుల ఆగ్రహం

**10 హెచ్‌పీ మోటర్లతో రైతులపై మోయలేని భారం..**

**వ్యవసాయానికి 3 గంటల కరెంటు చాలు..** రైతులు 10 హెచ్‌పీ మోటర్లు వాడాలి.. అన్న రేవంత్ వ్యాఖ్యలపై అన్నదాతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇదివరకే గతంలో కాంగ్రెస్ పాలనలో అష్టకష్టాలను చవిచూసిన రైతులు.. మరోసారి ఆ పార్టీ విధానాలను విని ఉలిక్కిపడుతున్నారు. అప్పటి కరెంటు కోతలు, ఆగమైన బతుకులను గుర్తు చేసుకుని కలవరపడుతున్నారు. పెద్ద మోటర్లతో బోర్లలో ఊట తగ్గి పొలమంతా పారే పరిస్థితి ఉండదన్నారు. లోవోల్టేజీ సమస్య ఏర్పడి మోటర్లు, బోర్లు కాలిపోయి మొదటికే మోసం వస్తుందని అంటున్నారు. ఇప్పుడున్న 3 హెచ్‌పీ, 5 హెచ్‌పీ మోటర్ల స్థానంలో 10 హెచ్‌పీ ఏర్పాటు చేయడమంటే జిల్లా రైతులపై మోయలేని భారం పడుతుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. సీఎం కేసీఆర్ చొరవతో స్వరాష్ట్రంలో కరెంటు కష్టాలు తీరడంతో పండుగలా వ్యవసాయం చేసుకుంటున్నామని, కాంగ్రెస్ వస్తే మళ్లీ పాత రోజులు తప్పవని హెచ్చరిస్తున్నారు. కాంగ్రెస్‌తో రాత్రిపూట లాంతర్లు పట్టుకొని పొలాలకు వెళ్లే గడ్డు పరిస్థితులు వస్తాయని, మళ్లీ కేసీఆర్‌కే పట్టం కడుతామని రైతులు చెబుతున్నారు.

-వికారాబాద్, నవంబర్ 17(నమస్తే తెలంగాణ)

సెంటర్ స్ప్రెడ్‌లో..

# నాన్ లోకల్ VS లోకల్

స్థానికుడైన బీఆర్‌ఎస్ అభ్యర్థి రోహిత్‌రెడ్డివైపే ప్రజలు

స్థానికేతరుడైన కాంగ్రెస్ అభ్యర్థికి ఎదురుగాలి.. ఏ గ్రామానికి వెళ్లినా మొహం చాటేస్తున్న జనం

8

తాండూరు అభివృద్ధిలో తనదైన ముద్ర వేసుకున్న ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి

ఐదేండ్లలో నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు రూ.3318 కోట్ల నిధులు ఖర్చు

తాండూరు నియోజకవర్గంలో లోకల్ వర్సెస్ నాన్-లోకల్‌గా ఎన్నికల సమరం నడుస్తున్నది. బీఆర్‌ఎస్ పార్టీ తరఫున స్థానికుడైన పైలట్ రోహిత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ తరఫున స్థానికేతరుడైన మనోహర్‌రెడ్డి బరిలో నిలువగా.. జనం స్థానికుడివైపే ఉన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి పరిగి నియోజకవర్గంలోని కులకచర్ల మండలవాసి కావడంతో తాండూరు ప్రజలు ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డికే బ్రహ్మరథం పడుతున్నారు. బీఆర్‌ఎస్ అభ్యర్థి ఎక్కడికెళ్లినా ఘనస్వాగతం లభిస్తున్నది. మరోవైపు కాంగ్రెస్ అభ్యర్థికి ప్రజల్లో ఆదరణ కరువైంది. ప్రచారంలో భాగంగా ఎక్కడికెళ్లినా జనం మొహం చాటేస్తున్నారు. నియోజకవర్గమంతటా కాంగ్రెస్‌కు ఎదురుగాలి వీస్తున్నది. ప్రజల్లో లోకల్-నాన్ లోకల్ ఫీలింగ్ రావడంతో వార్ వన్‌సైడ్‌గా మారిపోయింది. కాగా, ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారు. గత ఐదేండ్లలో రూ.3318 కోట్ల నిధులతో పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చేపట్టారు. ప్రధానంగా ప్రభుత్వ నర్సింగ్ కాలేజీ, ఇండస్ట్రియల్ పార్కు, వ్యవసాయ మార్కెట్, పాత తాండూరు ఫ్లైఓవర్, ప్రధాన రోడ్ల విస్తరణ, ప్రభుత్వ ఐటీఐ కాలేజీ, ఆటోనగర్ నిర్మాణం, ఇంటిగ్రేటెడ్ మార్కెట్ తదితర అభివృద్ధి పనులతో రోహిత్ రెడ్డి నియోజకవర్గ అభివృద్ధిలో తనదైన ముద్రవేసుకున్నారు.

-వికారాబాద్, నవంబర్ 17, (నమస్తే తెలంగాణ)